RNI: TGTEL/25/A0237 MANA SAKSHI GONTHUKA

# మన సాక్షి గొంతుక

తెలుగు దినపత్రిక

ఎడిటర్: గుండ రాజు

చీఫ్ ఎడిటర్: చింతల మధుకృష్ణ

RNI: TGTEL/25/A0237 MANA SAKSHI GONTHUKA

మన సాక్షి గొంతుక

తెలుగు దినపత్రిక

ఎడిటర్: గుండ రాజు

చీఫ్ ఎడిటర్: చింతల మధుకృష్ణ

విలేకరులు కావలెను

తెలుగు పత్రిక రంగంలో మరో సంచలనం

వినూత్న రీతిలో వెలువడుతు విశేష ఆదరణ పొందుతున్న మన సాక్షి గొంతుక (RNI:TGTEL/25/A0237) తెలుగు దినపత్రిక మరియు మన సాక్షి గొంతుక ఛానల్ కు తెలంగాణ మరియు ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాలలో పనిచేయుటకు జిల్లాలో జిల్లాల వారీగా స్టాఫ్ రిపోర్టర్లు, నియోజకవర్గాల వారి గా ఆర్సి ఇన్చార్జులు, మండలల వారీగా విలేకరులు కావలెను.



Cell: 9948686969 ,96763 33440

తెలంగాణ/ఆంధ్రప్రదేశ్ సంచిక01 సంపుటి113 పేజీలు 04 మంగళవారం07 అక్టోబర్ 2025



## బీజేపీ ఎంపీ, ఎమ్మెల్యేపై దాడి..

మన సాక్షి గొంతుక డెస్క్ ఉత్తర బెంగాల్‌లోని నాగరకటలో వరద బాధితులకు సహాయం చేయడానికి వెళ్లిన బీజేపీ ఎమ్మెల్యే శంకర్ ఘోష్, ఎంపీ ఖాగెన్ ముర్ముపై స్థానికులు దాడి చేశారు.దాడిలో తీవ్రంగా గాయపడిన బీజేపీ నాయకులు స్థానిక ఆసుపత్రిలో చేరి చికిత్స పొందుతున్నారు. ఈ దాడిని అధికార తృణమూల్ కాంగ్రెస్ (టిఎంసి) కుట్రగా బీజేపీ అభివర్ణిస్తోంది. ఈ ఘటన జల్‌పాయిగూడీ ప్రాంతంలో సోమవారం చోటుచేసుకుంది.



## మరో నాలుగు రోజులు వర్షాలే..

మన సాక్షి గొంతుక డెస్క్ రాష్ట్రంలో మరో నాలుగు రోజుల పాటు వర్షాలు కురిసే అవకాశం ఉందని హైదరాబాద్ వాతావరణ కేంద్రం హెచ్చరించింది. ఆయా జిల్లాలకు ఎల్లో అలర్ట్ జారీ చేసింది.నల్గొండ, సూర్యాపేట, మహబూబాబాద్, వరంగల్, హన్మకొండ, జనగాం, సిద్దిపేట, యాదాద్రి భువనగిరి, రంగారెడ్డి, హైదరాబాద్, మేడ్చల్ మల్కాజిగిరి, వికారాబాద్, మహబూబ్‌నగర్, నాగర్‌కర్నూల్, వనపర్తి, నారాయణపేట, జోగులాంబ గద్వాల జిల్లాల్లో అక్కడక్కడ వర్షం కురిసే అవకాశం ఉంది.

## 42శాతం రిజర్వేషన్లకు కట్టుబడి ఉన్నాం

మన సాక్షి గొంతుక డెస్క్ బీసీ రిజర్వేషన్లను వ్యతిరేకిస్తూ వేసిన పిటిషన్‌ను సుప్రీం కోర్టు కొట్టివేయడం శుభ పరిణామం అని డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క పేర్కొన్నారు.న్యాయస్థానం తీర్పును స్వాగతిస్తున్నాం.. కాంగ్రెస్ పార్టీ, రాష్ట్ర ప్రభుత్వం 42 శాతం బీసీలకు రిజర్వేషన్లు ఇచ్చే విషయంలో అన్ని రకాలుగా పోరాటాలు చేసి సాధిస్తాం.. ఇప్పటికే ప్రభుత్వం మూడు చట్టాలు, ఒక ఆర్డినెన్స్, ఒక జీవో ఇచ్చి బీసీ రిజర్వేషన్లు అమలు చేసేందుకు కృషి చేసింది.. ఈ కేసులో తెలంగాణ ప్రభుత్వం తరపున బలమైన వాదనలు వినిపించాం.. 42 శాతం రిజర్వేషన్లపై స్పష్టమైన వైఖరితో ఉన్నాం.. ఈ రిజర్వేషన్ల కోసం జీవో కూడా విడుదల చేశాం.. మా నిర్ణయానికి మేము కట్టుబడి ఉన్నామని తెలిపారు.





## ఆర్టీఐ వారోత్సవాల ‘లోగో’ ఆవిష్కరణ

మన సాక్షి గొంతుక డెస్క్ సమాచార హక్కు చట్టం(ఆర్టీఐ) వారోత్సవాల లోగోను ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్రెడ్డి ఆవిష్కరించారు.



## సిజెఐపై దాడి

మన సాక్షి గొంతుక డెస్క్ దేశ అత్యున్నత న్యాయస్థానం సుప్రీంకోర్టులో సాక్షాత్తూ భారత ప్రధాన న్యాయమూర్తి (సిజెఐ) బిఆర్ గవాయ్ పైనే ఓ మతోన్మాది షూ విసిరాడు. సోమవారం ఉదయం ఓ కేసు విచారణ సందర్భంగా ఈ ఘటన చోటు చేసుకుంది. సిజెఐ బిఆర్ గవాయ్, జస్టిస్ కె.వినోద్ చంద్రన్‌తో కూడిన ధర్మాసనంలో కేసు విచారణ సమయంలో డయాస్ వద్దకు వెళ్లిన న్యాయవాది రాకేష్ కిషోర్ ఒక్కసారిగా తన స్పోర్ట్స్ షూ తీసి, సిజెఐపైకి విసిరాడు. వెంటనే అప్రమత్తమైన భద్రతా సిబ్బంది లాయర్‌ని అడ్డుకుని బయటకి లాక్కెళ్లారు. అనంతరం పోలీసులకు అప్పగించారు. ‘సనాతనానికి జరిగే అగౌరవాన్ని భారతదేశం సహించదు’ అంటూ నిందితుడు గట్టిగా కేకలు వేశాడు. ఈ ఘటనతో కోర్టులో ఒక్కసారిగా గందరగోళం నెలకొంది.



## అసెంబ్లీ ఎన్నికల్లో పోటీ చేస్తున్నా..

మన సాక్షి గొంతుక డెస్క్ కేంద్ర ఎన్నికల సంఘం సోమవారం బిహార్ ఎన్నికల షెడ్యూల్ ప్రకటించడంతో తాను సిద్ధంగా ఉన్నానని ప్రశాంత్ తెలిపారు. అంతేకాదు ఎన్నికల్లో పోటీ చేయనున్న తమ జన్ సురాజ్ పార్టీ అభ్యర్థుల పేర్లను వెల్లడిస్తానని చెప్పారు.బీహార్ అసెంబ్లీ ఎన్నికల షెడ్యూల్ రావడంతో ప్రశాంత్ కిశోర్ మీడియాతో మాట్లాడారు. ‘మా పార్టీ ఎన్నికల్లో పోటీ చేస్తోంది. అభ్యర్థులను పార్టీ ఎంపిక చేస్తుంది. అక్టోబర్ 9న పేర్లు వెల్లడిస్తాం. లిస్ట్ వచ్చాక మీరు ఆశ్చర్యపోతారు. నా పేరు కూడా ఆ జాబితాలో ఉంటుంది. సో మీరంతా.. అక్టోబర్ 9న రండి.. మళ్లీ కలుద్దాం’ అని ప్రశాంత్ తెలిపారు.

## రెండేళ్లలోపు చిన్నారులకు దగ్గు మందు ఇవ్వొద్దు

మన సాక్షి గొంతుక డెస్క్ రెండేళ్లలోపు బాలలకు దగ్గు మందు ఇవ్వొద్దని, ఐదేళ్లలోపు పిల్లలకూ సాధారణంగా సిర్‌పలు వాడొద్దని పేర్కొంది. ఐదేళ్లు దాటిన చిన్నారులకు అవసరమైన మేరకు వైద్యుల పర్యవేక్షణలో సరైన మోతాదులో తక్కువ కాలంపాటు సిర్‌పలు వినియోగించాలని సూచించింది. ప్రభుత్వ, ప్రైవేటు ఆస్పత్రులు కూడా నాణ్యమైన తయారీ ప్రమాణాలతో కూడిన ఉత్పత్తులే రోగులకందించాలని కోరింది. ఇదిలా ఉంటే, 2025 మే నుంచి 2027 ఏప్రిల్ వరకూ గడువు గల ఎస్‌ఆర్-13 బ్యాచ్ కోల్డ్రిఫ్ సిర్‌పను వాడొద్దని రాష్ట్ర వైద్య ఆరోగ్యశాఖ హెచ్చరించింది.

# అభివృద్ధి పనులను ప్రారంభించిన



మన సాక్షి గొంతుక గోదావరిఖని రామగుండం కార్పొరేషన్ ఏరియా.ఎన్ టి పి సి లోని ఎఫ్సీఐ సెంటర్ అభివృద్ధి పనులు ఈ రోజు ప్రారంభమయ్యాయి.ఎఫ్ సి ఐ సెంటర్ రోడ్డు వెడల్పు పనులను కాంగ్రెస్ పార్టీ నాయకులతో కలిసి. ఎన్ టి పి సి పట్టణ కాంగ్రెస్ పార్టీ నాయకులతో కలిసిఅధ్యక్షుడు అసిఫ్ నాయకత్వంలో అభివృద్ధి పనులను ప్రారంభించిన మాజీ కార్పొరేటర్ ఫ్లోర్ లీడర్ మహంకాళి స్వామి మాజీ కార్పొరేటర్ మహంకాళి స్వామి మరియు ఎన్టిపిసి కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ఎండి ఆసిఫ్ పాషా మాట్లాడుతూ రామగుండం నియోజవర్గం అభివృద్ధి కోసం కృషి చేస్తూ తెలంగాణ రాష్ట్రంలో రామగుండం నియోజకవర్గం అభివృద్ధిలో ముందడుగు ఉండేవిధంగా ముందుకు వెళ్తున్న ఎమ్మెల్యే ఠాగూర్ జరుగుతున్న అభివృద్ధి పనులకు ప్రజలందరూ సహకరించాలని కోరారు ప్రజల సౌకర్యార్థం చేపట్టిన ఈ రోడ్డు వెడల్పు పనులను త్వరగాతిగా అధికారులను కోరడం జరిగింది రామగుండం నియోజకవర్గ అభివృద్ధి కోసం రామగుండం నియోజకవర్గ శాసనసభ్యులు ఎం ఎస్ రాష్ట్ర నిరంతరం అభివృద్ధి పనులను కృషి చేస్తున్నారు ఇది ఆ దిశగా మరో ముందడుగు అని తెలిపారు ఈ కార్యక్రమంలో రామగుండం మున్సిపల్ కార్పొరేషన్ మడిపల్లి మల్లేష్ నాయకులు బొడిగె భరత్, ఇతర కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# సమాజ అభివృద్ధికి నిరంతరం శ్రమించే వ్యక్తులు పాత్రికేయ మిత్రులు

ఆర్టీసీ ఎంప్లాయిస్ యూనియన్ ఆధ్వర్యంలో మధిర ప్రధాన మీడియా జర్నలిస్టులకు ఘన సన్మానం

అధ్యక్ష కార్యదర్శి కోశాధికారి పాగి బాలస్వామి,చేకూరి వినోద్, పల్లబోతు ప్రసాదులకు ఘన సన్మానం




మన సాక్షి గొంతుక న్యూస్// మధిర ప్రతినిధి మంద అశోక్మధిర ఆర్టీసీ ఎంప్లాయిస్ యూనియన్ ఆధ్వర్యంలో స్థానిక ఎంప్లాయిస్ యూనియన్ కార్యాలయంలో సోమవారం మధిర ప్రధాన మీడియా ప్రెస్ క్లబ్ నూతన కమిటీని ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా ఎంప్లాయిస్ యూనియన్ రాష్ట్ర కార్యదర్శి తిమ్మినేని రామారావు ఎమ్మార్సీ రావు మాట్లాడుతూ ప్రజలకు నిజమైన సమాచారం చేరవేసే క్రమంలో నిరంతరం శ్రమిస్తున్న పాత్రికేయులు సమాజ అభివృద్ధికి కీలక పాత్ర పోషిస్తున్నారని వారు పేర్కొన్నారు.మధిర డిపోని మూసివేస్తున్నారని ప్రకటన వచ్చిన వెంటనే మధిర జర్నలిస్టుల స్ఫూర్తితో ఉద్యమం చేపట్టి మధిర డిపోని కాపాడుకున్నామని వారు తెలిపారు.జర్నలిస్టులు సమాజానికి అద్దం పట్టే వ్యక్తులు అని,వారి సేవలు అమూల్యమని ప్రశంసించారు.అనంతరం ప్రధాన మీడియా ప్రెస్ క్లబ్ అధ్యక్ష కార్యదర్శులు కోశాధికారి పాగి బాలస్వామి,చేకూరి వినోద్, పల్లపోతు ప్రసాద్ ను ఘనంగా సన్మానించారు.ఈ కార్యక్రమంలో ఆర్టిసి ఎంప్లాయిస్ యూనియన్ మధిర డిపో కార్యదర్శి షేక్ నాగుల మీరా డిపో బాధ్యులు గోపాలరావు, జెవి కృష్ణారావు,ప్రధాన మీడియా ప్రెస్ క్లబ్ సహాయ కార్యదర్శి దుబాసి రాజేష్,ప్రచార కార్యదర్శులు వేముల నవీన్, కటికల శ్యామ్,కే కిషోర్, పసుపులేటి శ్రీనివాసరావు కార్యవర్గ సభ్యులు కోన నరసింహారావు, రామకృష్ణ తదితరులు పాల్గొన్నారు.



## కాంగ్రెస్ పార్టీ ప్రతి కార్యకర్త కష్టపడాలి పనిచేయాలి

## ఎమ్మెల్లే ఎం ఎస్ రాజ్ ఠాకూర్

మన సాక్షి గొంతుక గోదావరిఖని రామగుండం కార్పొరేషన్ ఏరియా.ప్రజా పాలనలో జరుగుతున్న అభివృద్ధి ప్రతి గడపకు చేరుకోవాలి ఎమ్మెల్లే ఎం ఎస్ రాజ్ ఠాకూర్ రామగుండం నియోజకవర్గ శాసనసభ్యులు ఎం ఎస్ రాజ్ ఠాకూర్ స్థానిక క్యాంప్ కార్యాలయంలో అంతర్గం మండల ముఖ్య నాయకులు, గ్రామ అధ్యక్షులతో సమావేశం నిర్వహించారు.సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ రానున్న స్థానిక సంస్థల ఎన్నికల నేపథ్యంలో ప్రతి ఒక్క కార్యకర్త కష్టపడి పనిచేయాలని, గ్రామ స్థాయి నుండి ప్రతి ఇంటికి వెళ్లి ప్రజలతో మమేకం కావాలని సూచించారు. కాంగ్రెస్ పార్టీ అభివృద్ధి పథకాలు, ప్రజల సంక్షేమం కోసం చేపట్టిన కార్యక్రమాలను ప్రతి ఇంటికి చేరవేయాలని, గెలుపు కోసం ప్రతి ఒక్కరూ అహర్నిశలు కృషి చేయాలని పిలుపునిచ్చారు.అలాగే, ప్రజలతో ఎప్పటికప్పుడు సంబంధాలు కొనసాగిస్తూ వారి సమస్యలు విని వెంటనే పరిష్కారం చూపే విధంగా వ్యవహరించాలని ఎమ్మెల్యే రాజ్ ఠాకూర్ సూచించారు. రాబోయే ఎన్నికల్లో పార్టీ బలాన్ని మరింత పెంచేందుకు సమష్టిగా పనిచేయాలని ఆయన నేతలను, కార్యకర్తలను ఆహ్వానించారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు, సీనియర్ నాయకులు, గ్రామ అధ్యక్షులు, పార్టీ కార్యకర్తలు పాల్గొన్నారు..

## మాదిగలకు మంత్రి పొన్నం, క్షమాపణ చెప్పాలని

## ఎమ్మార్పీఎస్, డిమాండ్.



జగిత్యాల జిల్లా అక్టోబర్ 06 మన సాక్షి గొంతుక న్యూస్ ప్రతినిధి (గంగాధర మధుసూదన్)జగిత్యాల జిల్లా కేంద్రంలో ఎమ్మార్పీఎస్,ఆధ్వర్యంలో పాత్రికేయుల నిర్వహించారు. ముఖ్య అతిథిగా ఎంఎస్పీ జిల్లా అధ్యక్షులు దూమల గంగారం ఎమ్మార్పీస్, జిల్లా అధ్యక్షులు సురుగు శ్రీనివాస్,హాజరై మాట్లాడుతూ నిన్న హైదరాబాద్ లోని "జూబ్లీహిల్స్" లో జరిగిన పాత్రికేయుల సమావేశం లో మంత్రి పొన్నం ప్రభాకర్ గౌడ్ మాదిగల ఆత్మగౌరవాన్ని దెబ్బతీసే విధంగా సహచర మంత్రి అయినా అడ్లూరి లక్ష్మణ్ ని కించపరిచే విధంగా మాట్లాడడాన్ని ఖండించారు. 24, గంటల్లో బహిరంగ క్షమాపణ చెప్పకుంటే "పద్మ శ్రీ" మందకృష్ణ మాదిగ ఆదేశాల మేరకు ఉమ్మడి జిల్లా వ్యాప్తంగా అన్ని మండల కేంద్రాలలో పొన్నం దిష్టిబొమ్మను దహనం చేసి తన కార్యాలయాన్ని ముట్టడిస్తామని హెచ్చరించారు.మాదిగలకు, డబ్బులు మరియు పదవుల కన్నా ఆత్మగౌరవమే ముఖ్యమని ఇలాంటి సంఘటనలు పునరావతం కాకుండా తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తక్షణమే పొన్నం ప్రభాకర్ పై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఎంఎస్పీ జిల్లా అధికార ప్రతినిధి బెజ్జంకి సతీష్, జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్, చెట్టుపల్లి లక్ష్మణ్, జిల్లా నాయకులు నక్క సతీష్ జిల్లా ఉపాధ్యక్షులు బొల్లె అనిల్, నియోజకవర్గ ఇన్చార్జ్ బొల్లారం దివాకర్, కో ఇంచార్జి పోడేటి సునీల్, దయ్యాల హనుమంతు, కోల్లూరు సురేందర్, న్యాతరి రమేష్, గంగాధర మధుసూదన్,చలిగంటి శ్రీధర్, గంగాధర సునీల్,న్యాతరి రమేష్,తదితరులు పాల్గొన్నారు.




## కాంట్రాక్ట్ అవుట్సోర్సింగ్, స్కీం వర్కర్లను పర్మినెంట్ చేయాలి.

మన సాక్షి గొంతుక గోదావరిఖని ఎన్ టి పి సి ఏరియా.కనీస వేతనాలు అమలు ఇవ్వాలనీ డిమాండ్ చేస్తూ ఏ ఎల్ సి ఆఫీస్ వద్ద ధర్నా చేసి వినతిపత్రం ఇవ్వడం జరిగింది. భారత కార్మిక సంఘాల సమాఖ్య (ఐ ఎఫ్ టీ యు) రాష్ట్ర పిలుపులో భాగంగా కాంట్రాక్టు ఔట్సోర్సింగ్ ఉద్యోగులను,కార్మికులను పర్మినెంట్ చేయాలని, స్కీం వర్కర్లను కార్మికులుగా, ఉద్యోగులుగా గుర్తిస్తూ పర్మనెంట్ చేయాలని వారికి కనీస వేతనాలు అమలు చేయాలని ఉద్యోగ, సాంఘిక భద్రతను గ్యారెంటీ చేయాలని డిమాండ్ చేస్తూ లేబర్ డిపార్ట్మెంట్ కార్యాలయాల ముందు ధర్నాలు చేసి వినతి పత్రాలు ఇవ్వాలని పిలుపునివ్వడం జరిగింది. ఈ పిలుపులో భాగంగా సోమవారం.రామగుండం ఎన్టిపిసి అసిస్టెంట్ లేబర్ కమిషనర్ కార్యాలయం ముందు ఐ ఎఫ్ టి యు పెద్దపల్లి జిల్లా కమిటీ ఆధ్వర్యంలో ధర్నాలి నిర్వహించి. కమిషనర్ గారికి వినతిపత్రం ఇవ్వడం జరిగింది.



## ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో విద్యార్థులకు డిక్షనరీలు పంపిణీ

మన సాక్షి గొంతుక న్యూస్// మధిర ప్రతినిధి మంద అశోక్చింతకాని మండలం నాగులవంచ ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో పిఆర్టియు జిల్లా మాజీఅధ్యక్షులు ఎలమద్ది వెంకటేశ్వర్లు(వై.వి) పాఠశాల విద్యార్థులకు డిక్షనరీలు పంపిణీచేశారు.ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వంకల్పిస్తున్నసదుపాయాలతోపాటుమాలాంటిదాతలుఇచ్చేటటువంటిసదుపాయాన్ని ఉపయోగించుకొని ఉన్నత శిఖరాలకు ఎదగాలని ఆయనకోరారు.ఈకార్యక్రమంలోపాఠశాలగెజిటెడ్,ప్రధానోపాధ్యాయులుకనపర్తివెంకటేశ్వరరావు,రిటైర్డ్ గెజిటెడ్ ప్రధానోపాధ్యాయులు అంబటిశాంతయ్య,తెలుగుదేశం పార్టీ మండల అధ్యక్షుడు తేలుకుంట్ల శ్రీనివాసరావు,పాఠశాలఉపాధ్యాయులుకేశవులు,వెంకటరత్నం,ఎంచంద్రరావు,రత్నకుమారి,వీరప్రసాదు,లక్ష్మణరావు,జయలక్ష్మి,రమేష్, షేక్ అబ్జల్,జూనియర్ అసిస్టెంట్ హరికృష్ణ,సిఆర్పి పద్మజ పాల్గొన్నారు.



## బిఆర్ఎస్ లో చేరిక

మన సాక్షి గొంతుక ప్రతినిధి బచ్చన్నపేట మండలంజనగామ జిల్లా బచ్చన్నపేట మండలం తమ్మడపల్లి కాంగ్రెస్ యూత్ అధ్యక్షులు దొమ్మాట చందు, బిఆర్ఎస్ మండల అధ్యక్షులు బొడిగం చంద్రారెడ్డి తమ్మడపల్లి గ్రామ శాఖ అధ్యక్షుడు, కంసాని సిద్ధారెడ్డి ఆధ్వర్యంలో బిఆర్ఎస్ పార్టీ లోచేరారుఅనంతరంవారుమాట్లాడుతూ,జనగామఎమ్మెల్యే పల్లా రాజేశ్వర్ రెడ్డి చేసిన అభివృద్ధిని చూసి బిఆర్ఎస్ పార్టీలో చేరుతున్నారని కాంగ్రెస్ పార్టీ ప్రజల్లో విశ్వాసం కోల్పోయిందని, త్వరలో మరికొంతమంది బిఆర్ఎస్ పార్టీలో చేరుతారని ప్రజల కు రైతులకు మేలు చేసిన పార్టీ బీఆర్ఎస్అని అన్నారు ఈ కార్యక్రమంలో సిహెచ్ శ్రీనివాస్ రెడ్డి,బిఆర్ఎస్ యూత్ అధ్యక్షులు గోలకొండ రవి,మధు సుధన్ రెడ్డి , కె , కర్ణకర్, కె,రాజు,కె, ఆశీర్వాదం,కృష్ణరెడ్డి తది తరులు పాల్గొన్నారు.

# మన సాక్షి
గొంతుక

మంగళవారం07
అక్టోబర్ 2025




## శంకర్‌పల్లి డబుల్ బెడ్ రూమ్ లలో పెండింగ్ పనులను పరిష్కరించండి

చేవెళ్ల ఎమ్మెల్యే యాదయ్యను కోరిన నివాస గృహాల యజమానులు

మన సాక్షి గొంతుక ప్రతినిధి/ శంకర్‌పల్లి: (రాజేష్ గౌడ్ గండేటి):శంకర్‌పల్లి మున్సిపల్ పరిధిలోని డబుల్ బెడ్ రూమ్ లలో 1 నుండి 13 బ్లాక్ లలో పెండింగ్ పనులను పరిష్కరించండని బ్లాక్ ల అధ్యక్షులు, నివాస గృహాల యజమానులు ఎమ్మెల్యేను కోరారు. సోమవారం డబల్ బెడ్ రూమ్ నివాస గృహంలో అసంపూర్తిగా ఉన్న పనులను చేవెళ్ల ఎమ్మెల్యే యాదయ్య పరిశీలించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ మూసి ఉన్న దుకాణాలను తెరవడం, రోడ్ల మరమ్మత్తులు, వీధిదీపాలు, బస్ స్టాప్, నీటి సరఫరా సమస్యలను వెంటనే తీరుస్తానని కాలనీ వాసులకు హామీ ఇచ్చారు. డబుల్ బెడ్ రూమ్ కాలనీవాసులు ఎమ్మెల్యేకు కృతజ్ఞతలు తెలిపారు.




## ఖమ్మం ప్రభుత్వ ఆసుపత్రిలో డి అడిక్షన్ సెంటర్ ప్రారంభం

మన సాక్షి గొంతుక న్యూస్// ప్రతినిధి మంద అశోక్ ఖమ్మం ప్రభుత్వ ఆసుపత్రిలో జిల్లా ప్రధాన న్యాయమూర్తి ఆదేశాల మేరకు కార్యదర్శి కె.వి చంద్రశేఖర రావు లీగల్ ఎయిడ్ సెంటర్ తో పాటు డి అడిక్షన్ రిహాబిలిటేషన్ సెంటర్ ను ప్రారంభించారు. చంద్రశేఖర రావు మాట్లాడుతూ యువత తప్పుదారి పట్టకుండా కాపాడడం మనందరి బాధ్యత అని, డ్రగ్స్ కు బానిసైన వారికి కౌన్సిలింగ్ మరియు చికిత్స అందించేందుకు ప్రతి శనివారం ఉదయం 9 గంటల నుండి సాయంత్రం నాలుగు గంటల వరకు మీ కేంద్రం పనిచేస్తుందని అన్నారు. ఈ కార్యక్రమంలో లీగల్ ఎయిడ్ బృందం పాల్గొన్నారు.



## టిక్లీ అకాల మరణంతో.. దిగ్భ్రాంతికి లోనైనా మాజీ మంత్రి సబితా ఇంద్రారెడ్డి

కేసీ తండా గ్రామానికి చెందిన మాజీ ఎంపిటిసి జాటోత్ బద్రు నాయక్ చెల్లెలు రాత్లవత్ టిక్లీ

( మన సాక్షిగొంతుక ప్రతినిధి మహేశ్వరం అక్టోబర్ 6:) రంగారెడ్డి జిల్లా మహేశ్వరం నియోజకవర్గ మహేశ్వరం మండల కేంద్రంలోని కే.సి తండాలో... మాజీ ఎంపిటిసి జాటోత్ బద్రి నాయక్ చెల్లెలు రాత్లావత్ టిక్లి అకాల మరణం చెందడంతో మాజీ మంత్రి సబితా ఇంద్రారెడ్డి హుటాహుటిన కేసి తండా గ్రామానికి చేరుకొని టిక్లీ మృతదేహం పై పూలమాలవేసి కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలియజేసి మనో ధైర్యాన్ని కుటుంబ సభ్యులకి తెలియజేస్తూ ప్రగాఢ సానుభూతి తెలియజేసిన మాజీ మంత్రి సబితా ఇంద్రారెడ్డి మాజీ మంత్రి తో పాటు బిఆర్ఎస్ పార్టీ నాయకులు కార్యకర్తలు తదితరులు అంతిమయాత్రలో పెద్ద ఎత్తున పాల్గొనడం జరిగింది




## బ్రెస్ట్ క్యాన్సర్ పై మహిళలకు అవగాహన

మన సాక్షి గొంతుక న్యూస్//మధిర ప్రతినిధి మంద అశోక్జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారిని డాక్టర్ బానోత్ కళావతి భాయ్ ఆదేశాల మేరకు గ్రామీణ పట్టణ ప్రాంతాల్లో ప్రజలకు ప్రధానముగా క్యాన్సర్ ప్రభావం గురించి సంపూర్ణముగా అవగాహన కల్పించాలని తెలిపారు.మండల పీహెచ్ సీ పరిధిలో దెందుకూరు వైద్యులు డాక్టర్ సాయి పృథ్వి రాజ్ నాయక్ ఆధ్వర్యంలో మధిర 2వ సబ్ సెంటర్ ఎస్సి కాలనీ నందు ముఖ్యముగా మహిళలను కొంతమందిని సమావేశపరచి సంపూర్ణముగా బ్రెస్ట్ క్యాన్సర్ గురించి డాక్టర్ జాహ్నవి బెస్ట్ క్యాన్సర్ గురించి రాకుండా ఎలాంటి జాగ్రత్తలు తీసుకోవాలి దాని లక్షణాలు ఎలా గుర్తించాలి అంటే బెస్ట్ చుట్టూ గడ్డలు వుంటే ప్రత్యేక వైద్యుల సలహా మేరకు మమ్మో గ్రాఫీ ద్వారా తెలుసుకోవచ్చు అని,అదే విధంగా ఆహారం అలవాట్లు మార్చుకోవాలని వివరించారు.అదే విధంగా మిగతా శరీరం లో వివధా భాగాలకు వచ్చే క్యాన్సర్ గురించి డాక్టర్ పృథ్వి,కమ్యూనిటీ హెల్త్ ఆఫీసర్ వి వెంకటేశ్వర్లు వివరించారు.ఈ కార్యక్రమంలో హెల్త్ సూపర్ వైజర్స్ సుబ్బలక్ష్మి,లంకా కొండయ్య,ఎఎన్ఎమ్ వి విజయ్ కుమారి,ఆశ కార్యకర్తలు, అంగన్వాడీ కార్యకర్తలు మెప్మా సిబ్బంది పాల్గొన్నారు.



## శ్రీ సాయి చంద్ర ఫౌండేషన్ ఆధ్వర్యంలో బియ్యం వితరణ

మన సాక్షి గొంతుక న్యూస్/జనగామ రూరల్:మండలంలోని గానుగుపహాడ్ గ్రామానికి చెందిన బిఆర్ఎస్ సీనియర్ కార్యకర్త దాసరి శ్రీనివాస్ ఇటీవలే మరణించారు.వారి కుటుంబ ఆర్థిక స్థితిగతులను తెలుసుకొని శ్రీ సాయి చంద్ర ఫౌండేషన్ చైర్మన్ ఇరుగు సిద్దులు 25 కిలోల బియ్యం ఆర్థిక వితరణ చేయడం జరిగింది.ఈ కార్యక్రమంలో గ్రామ పెద్దలు ఎడుమ ఐలయ్య,శానమైన శ్రీనివాస్ ,రెడ్డబోయిన బాలస్వామి,కారింగుల చంద్రారెడ్డి,కనబోయిన రఘు, కొర్ర శంకర్,సుద్దాల అంజయ్య,సారయ్య,ఇరుగు అశోక్,గుర్రం చంద్రయ్య,గుర్రం ఎల్లయ్య,గుర్రం పోచయ్య, ఇరుగు చంద్రయ్య మరియు గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

## ఐపీఎస్ మహేష్ భగవత్‌ను మర్యాదపూర్వకంగా కలిసిన గ్రూప్-1ఆఫీసర్ గడ్డమిది జయకృష్ణ.




మనసాక్షిగొంతుక ప్రతినిధి మహేశ్వరంఅక్టోబర్ 06: రంగారెడ్డి జిల్లా మహేశ్వరం నియోజకవర్గం మహేశ్వరం మండలం తుమ్మలూరు గ్రామానికి చెందిన గడ్డమిది జయకృష్ణ,తెలంగాణ రాష్ట్ర గ్రూప్-1 పరీక్షల్లో అద్భుత విజయాన్ని సాధించి అసిస్టెంట్ ట్రెజరీ ఆఫీసర్ (ఏటీవో)గా నియమితులైన తరువాత,ఇటీవల తెలంగాణ రాష్ట్ర పోలీసు ప్రధాన అధికారి (డిజిపి) బత్తిని శివదర్ రెడ్డిని మర్యాదపూర్వకంగా కలిశారు.ఈ సందర్భంగా డీజీపీగా బాధ్యతలు స్వీకరించిన శివదర్ రెడ్డికి జయకృష్ణ శుభాకాంక్షలు తెలిపారు. తమ సొంత ప్రాంతమైన ఇబ్రహీంపట్నంలోనే జయకృష్ణ సేవలు అందించబోతుండటం పట్ల డీజీపీ సంతోషం వ్యక్తం చేశారు.సాధారణ రైతు కుటుంబం నుండి కష్టపడి గ్రూప్-1స్థాయికి చేరుకోవడం ఎంతో గర్వకారణం.ఇలాంటి యువత సమాజానికి ఆదర్శంగా నిలుస్తారు,అని డీజీపీ అభినందనలు తెలిపారు.అలాగే జయకృష్ణ, సీనియర్ ఐపీఎస్ అధికారి మహేష్ భగవత్ ని కూడా మర్యాదపూర్వకంగా కలిశారు.ఈ సందర్భంగా ఆయన భవిష్యత్ లక్ష్యం అయిన యుపిఎస్సి సాధనపై మహేష్ భగవత్ విలువైన సూచనలు అందించారు.గ్రూప్-1 విజయం ఆరంభం మాత్రమే:-అదే క్రమశిక్షణ,కృషితో యుపిఎస్సి లక్ష్యాన్ని చేరుకోవాలి,అని మహేష్ భగవత్ ప్రోత్సాహం అందించారు.ఈ సందర్భంగా జయకృష్ణ గ్రామ యువకుడు కటికల యాదగిరితో కలిసి డీజీపీ శివదర్ రెడ్డి మరియు మహేష్ భగవత్ ని మర్యాదపూర్వకంగా కలిశారు.జయకృష్ణ మాట్లాడుతూ నా కుటుంబం,గురువులు,గ్రామ ప్రజల ఆశీస్సులు వల్లనే ఈ స్థాయికి చేరగలిగాను. నా తుదిలక్ష్యం యుపిఎస్సి ద్వారా దేశ సేవ చేయడం,అని తెలిపారు.తుమ్మలూరు గ్రామానికి చెందిన యువకుడైన జయకృష్ణ విజయాన్ని అధికారులు,గ్రామ ప్రజలు,స్నేహితులు హర్షిస్తూ అభినందనలు తెలిపారు

## సీఎం రిలీఫ్ ఫండ్ చెక్ అందజేత



మన సాక్షి న్యూస్/జనగామ టౌన్:జనగామ శాసనసభ్యులు,అభివృద్ధి ప్రధాత,విద్యాదాత పెద్దలు డాక్టర్ పల్లా రాజేశ్వర్ రెడ్డి సహకారంతో మంజూరైన సీఎం రిలీఫ్ ఫండ్ చెక్ ను స్థానిక బిఆర్ఎస్ నాయకులు పట్టణంలోని 29 వ వార్డ్ లో నీలం భాగ్య కు అందజేయడం జరిగింది.ఈ కార్యక్రమంలో మాజీ మున్సిపల్ కౌన్సిలర్స్ ముస్తాల దయాకర్,ధర్మపురి శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు



## కాంగ్రెస్ కుటుంబ సభ్యులను పరామర్శించిన కొమ్మూరి

మన సాక్షి గొంతుక న్యూస్/జనగామ రూరల్:మండలంలోని శామీర్ పేట గ్రామంలో మాజీ పిఎసిఎస్ చైర్మన్ చాడగొండ రాంరెడ్డి సతీమణి అన్నమ్మ (65) గారు ఇటీవలే మరణించారు.విషయం తెలుసుకొన్న డీసీసీ అధ్యక్షుడు,జనగామ నియోజకవర్గ ఇంచార్జ్ కొమ్మూరి ప్రతాప్ రెడ్డి వారి కుటుంబ సభ్యులను సోమవారం పరమర్శించారు.వారి కుటుంబానికి ప్రగాఢ సానుభూతి తెలుపుతూ,పార్టీ ఎల్లవేళలా అండగా ఉంటుందన్నారు.వారి వెంట జనగామ వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ బనుక శివరాజ్ యాదవ్,జనగామ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు లింగాల నర్సిరెడ్డి,సీనియర్ కాంగ్రెస్ నాయకులు సర్వల నర్సింగరావు,పట్టణ కాంగ్రెస్ అధ్యక్షులు చెంచారపు బుచ్చిరెడ్డి,ఎస్సీ సెల్ జిల్లా అధ్యక్షుడు గానిపాక మహేందర్,గ్రామ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు చాడగొండ కృష్ణ రెడ్డి,నర్మెట్ట మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు రాజబోయిన లక్ష్మీనారాయణ ,పీఏసిఎస్ డైరెక్టర్ జినుకల రాజు,జనగామ మండల యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు ప్రకాశ్ యాదవ్,సీనియర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు భూపాల్ రెడ్డి,సాధం మధుసూదన్,తాండ్ర రాములు,కడకంచి వీరమల్లు,కంసాని భాస్కర్ రెడ్డి,పత్తి నరేందర్,జిట్టే బాలకుమార్,సాధం చిన్న,తాండ్ర ప్రవీణ్,ఎస్.కె బషీర్,జగదీష్,తాండ్ర నర్సింగరావు,సాధం రమేష్,యూత్ కాంగ్రెస్ నాయకులు మహేష్,రాజు,పాషా,శ్రీను, తదితరులు పాల్గొన్నారు.



## జల్ పల్లిలో ఓట్ చోరీ సంతకాల సేకరణ కార్యక్రమం

(మనసాక్షిగొంతుక ప్రతినిధి మహేశ్వరం అక్టోబర్ 6:) రంగారెడ్డి జిల్లా మహేశ్వరం నియోజకవర్గం బాలాపూర్ మండల కేంద్రంలోని జెల్పల్లి మున్సిపాలిటీ పరిధిలోని.. షేక్ జాంగిర్ ఆధ్వర్యంలో ఓట్ చోరీ సంతకాల సేకరణ కార్యక్రమం నిర్వహించడం జరిగింది కాంగ్రెస్ నాయకులు జలపల్లి మున్సిపాలిటీ అంబేద్కర్ చౌరస్తాలో పెద్ద ఎత్తున ఈ యొక్క కార్యక్రమాన్ని నిర్వహించడం జరిగింది ఈ యొక్క కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ కోఆర్డినేటర్ షేక్ జాంగిర్ రంగారెడ్డి జిల్లా చేనేత విభాగం అధ్యక్షులు మస్నా రవికుమార్, మాజీ కౌన్సిలర్ కే లక్ష్మీనారాయణ ఐఎన్టియుసి అధ్యక్షులు చింతకింది నవీన్ గౌడ్ యూత్ కాంగ్రెస్ జనరల్ సెక్రెటరీ సయ్యద్ నవాజ్ మరియు కాంగ్రెస్ నాయకులు కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొని ఈ యొక్క కార్యక్రమాన్ని విజయవంతం చేయడం జరిగింది

# పిల్లల రీడింగ్ స్కిల్స్ పెంపుకు ప్రణాళికాబద్ధంగా చర్యలు.....



మన సాక్షి గొంతుక న్యూస్// ప్రతినిధి మంద అశోక్పిల్లల రీడింగ్ స్కిల్స్ పెంపుకు ప్రణాళికాబద్ధంగా చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి అన్నారు.కలెక్టరెట్ లోని తన చాంబర్లో సోమవారం జరిగిన పిల్లల రీడింగ్ స్కిల్ కార్యక్రమంపై జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి సంబంధిత అధికారులతో సమీక్షించారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలకు వెళ్ళే ప్రతి విద్యార్థికి తప్పని సరిగా చదివే సామర్థ్యం అందే దిశగా పిల్లల రీడింగ్ స్కిల్ కార్యక్రమం కార్యక్రమం అమలు చేస్తున్నామని అన్నారు.చింతకాని మండలంలో ఎంపిక చేసిన 5 ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలల్లో పైలెట్ ప్రాజెక్టు క్రింద పిల్లలకు రీడింగ్ సామర్థ్యం పెంచేందుకు ప్రత్యేకంగా తయారు చేసిన యాప్ ట్రయల్ రన్ చేయడం జరుగుతుందని అన్నారు.జిల్లాలోని అన్ని ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలల్లో ప్రతి రోజూ పిల్లల రీడింగ్ స్కిల్ కార్యక్రమం క్రింద ఉపాధ్యాయులు ప్రత్యేక ఫోకస్ పెట్టి పిల్లలు చదివే సామర్థ్యం పెంపుదలకు కృషి చేయాలని, ప్రతిరోజు మధ్యాహ్నం 3 నుంచి 4 గంటల వరకు ఒక పీరియడ్ రీడింగ్ సామర్థ్యం కోసం కేటాయించాలని, నేటి (మంగళవారం) నుంచి ఈ కార్యక్రమం ప్రారంభం కావాలని కలెక్టర్ ఆదేశించారు.ప్రతి విద్యార్థికి తప్పనిసరిగా రీడింగ్ స్కిల్ అందాలని,పిల్లలు చదవడంతో పాటు చదివింది అర్థం చేసుకునే గ్రహణశక్తి పెంపొందించేలా మన బోధన ఉండాలని అన్నారు.ఈ సమావేశంలో విద్యాశాఖ ప్లానింగ్ కోఆర్డినేటర్ సి.హెచ్.రామకృష్ణ, సిఎంఓ ప్రవీణ్,అధికారులు తదితరులు పాల్గొన్నారు.



### ఆంధ్రప్రదేశ్ బీజేవైఎం రాష్ట్ర అధ్యక్షుడిగా సునీల్ రెడ్డి

# బాధ్యతలు స్వీకరణ

షాద్ నగర్.మన సాక్షి గొంతుకకర్నూల్: ఆంధ్రప్రదేశ్ బీజేవైఎం (భారతీయ జనతా యువ మోర్చా) రాష్ట్ర అధ్యక్షుడిగా సునీల్ రెడ్డి సోమవారం ఘనంగా బాధ్యతలు స్వీకరించారు. ఈ కార్యక్రమానికి బీజేవైఎం తెలంగాణ రాష్ట్ర మాజీ అధ్యక్షుడు చేవెళ్ల మహేందర్, ప్రస్తుత బీజేవైఎం నాయకులు మరియు ఇతర రాష్ట్ర నేతలు హాజరయ్యారు.ఈ సందర్భంగా సునీల్ రెడ్డి మాట్లాడుతూ ు "పార్టీ విశ్వాసాన్ని నిలబెట్టుకుంటూ యువతలో దేశభక్తిని, సామాజిక సేవాస్ఫూర్తిని పెంపొందించేందుకు కృషి చేస్తాను. బీజేవైఎం ఒక ఉద్యమశక్తి. గ్రామ స్థాయి వరకు యువతను సమీకరించి ప్రధాని నరేంద్ర మోదీ చూపిస్తున్న అభివృద్ధి దిశగా రాష్ట్ర యువతను నడిపించడమే మా లక్ష్యం" అని తెలిపారు.అలాగే, బీజేవైఎం తెలంగాణ రాష్ట్ర మాజీ అధ్యక్షుడు చేవెళ్ల మహేందర్ మాట్లాడుతూ ు "సునీల్ రెడ్డి నాయకత్వంలో ఆంధ్రప్రదేశ్ బీజేవైఎం మరింత బలపడుతుందని నమ్ముతున్నాను. యువతలో ఉన్న ఉత్సాహం, నిబద్ధతను పార్టీ కార్యక్రమాల రూపంలో మార్చి, బీజేపీ సిద్ధాంతాలను ప్రతి ఇంటికి చేర్చేలా కృషి చేయాలని సూచిస్తున్నాను" అన్నారు.కార్యక్రమంలో తెలంగాణ బీజేవైఎం నాయకులు, కార్యకర్తలు పాల్గొని సునీల్ రెడ్డికి పూలమాలలతో ఘన స్వాగతం పలికారు. కొత్త రాష్ట్ర అధ్యక్షుడిని బీజేవైఎం నాయకులు సన్మానించి, భవిష్యత్ కార్యకలాపాల్లో విజయం సాధించాలని ఆకాంక్షించారు

### ప్రతి కార్యకర్త సైనికుడిల

# పనిచేయాలి



తిరుమలాయపాలెం అక్టోబర్ 6 మన సాక్షి గొంతుకపాలేరు నియోజకవర్గం మాజీ శాసనసభ్యులు కందాళ ఉపేందర్ రెడ్డి ఆదేశానుసారం మేరకు బీఆర్ఎస్ పార్టీ కొప్పుల ఉపేందర్ రెడ్డి నాయకత్వం లో బీఆర్ఎస్ పార్టీ నిర్ణయించిన అభ్యర్థుల గెలుపుకు ప్రతి ఒక్క కార్యకర్త సైనికులగా పని చేసే విదంగా శక్తి లాగా పనిచేసే విదంగా పాలేరు నియోజకవర్గం తిరుమలాయపాలెం మండలంలో ఎంపీటీసీ సర్పంచుల ఎన్నికలు ఎప్పుడైనా రావచ్చుని , ప్రతి ఒక్క కార్యకర్త యుద్ధానికి సిద్ధమై ఉండాలని స్థానిక ఎన్నికల్లో గెలుపు కాదు ముఖ్యం మెజారిటీ ముఖ్యం అని కొప్పుల ఉపేందర్ రెడ్డి గారు అన్నారు



### కాకరవాయి గ్రామంలో వేడెక్కిన

# రాజకీయ సమీకరణలు

తిరుమలాయపాలెం, అక్టోబర్ 6: //మన సాక్షి గొంతుక//తిరుమలాయపాలెం మండలంలోని కాకరవాయి గ్రామం రాజకీయ వేడి పుంజుకుంటోంది. గ్రామ ఎంపీటీసీ స్థానానికి ప్రధాన పార్టీల్లో తీవ్ర పోటీ నెలకొంది. ముఖ్యంగా ఈసారి బీసీ మహిళా రిజర్వ్గా ఉన్న ఈ స్థానానికి కాంగ్రెస్, సిపిఐతో పాటు ఇతర పార్టీల నేతలూ బరిలోకి దిగేందుకు సన్నద్ధమవుతున్నారు.కాంగ్రెస్ పార్టీ తరఫున తవడ బోయిన కృష్ణ సతీమణి శ్రీలత ఎంపీటీసీ అభ్యర్థిగా ముందుకు వస్తున్నట్లు విశ్వసనీయ సమాచారం. పార్టీ కార్యకర్తలతో భేటీలు, ఇంటింటి ప్రచారానికి రూపకల్పన వంటి కార్యక్రమాలు ఇప్పటికే ప్రారంభమయ్యాయి.ఇక మరోవైపు, సిపిఐ కూడా ఈ సారి గ్రామస్థాయిలో తమ బలాన్ని చూపించేందుకు సిద్ధమవుతోంది. గత ఎన్నికల్లో కాంగ్రెస్%-%సిపిఐ పొత్తు కారణంగా ఈ రెండు పార్టీలు సంయుక్తంగా పోటీ చేసి మంచి ఫలితాలను సాధించాయి. అయితే ఈసారి ఆ పొత్తు కొనసాగుతుందా? లేక విడిగా పోటీ చేస్తారా? అన్నది ఇంకా స్పష్టత రాలేదు.నామినేషన్లకు ఇంకా కొని రోజులు మాత్రమే ఉండటంతో, రెండు పార్టీల మధ్య చర్చలు వేగం పుంజుకున్నాయి. స్థానిక నాయకులు అయితే "పొత్తు ఉంటే బలమైన అభ్యర్థిని నిలబెడతాం, లేకపోతే స్వతంత్రంగా పోటీకి సిద్ధం" అని అంటున్నారు.కాకరవాయిలో గత ఎన్నికల్లో ఓటర్ల సంఖ్య గణనీయంగా పెరిగిన నేపథ్యంలో, బీసీ మహిళా ఓటర్ల ప్రాధాన్యం ఈ సారి కీలకం కానుంది. గ్రామ ప్రజలతో సాన్నిహిత్యం, అభివృద్ధి వాగ్దానాలు, పార్టీ మద్దతు ఇవన్నీ అభ్యర్థుల విజయానికి నిర్ణయాత్మక అంశాలుగా మారనున్నాయి.ఇక కాంగ్రెస్ లోపల కూడా టికెట్ కోసం అనేక మంది ఆశావహులు లైన్లో ఉన్నారని సమాచారం. తుది అభ్యర్థి ఎంపికపై మండల కాంగ్రెస్ నాయకత్వం తహతహలాడుతోంది.స్థానిక రాజకీయ వర్గాల అంచనా ప్రకారం, సిపిఐ%-%కాంగ్రెస్ పొత్తు కొనసాగితే పోటీ ఏకపక్షంగా మారే అవకాశం ఉంది. కానీ, పొత్తు విఫలమైతే ఈ సారి కాకరవాయి ఎంపీటీసీ పోటీ అత్యంత ఉత్కంఠభరితంగా మారనుంది.





### బి ఆర్ ఎస్ పార్టీ అధిష్టానం ఆదేశిస్తే

# ఎంపీటీసీ బరిలో ఉంటాను

తిరుమలాయపాలెం సెప్టెంబర్ 6 //మన సాక్షి గొంతుక//మండల పరిధిలోని మేడిద పల్లి ఎంపీటీసీ బరిలో నేనున్నానంటూ మేడిద పల్లి గ్రామపంచాయతీ శివారు కుక్కల తండాకు చెందిన ఇస్లావత్ సుమశ్రీ బావ్ సింగ్ మేడిద పల్లి ఎంపీటీసి స్థానానికి టిఆర్ఎస్ పార్టీ అధిష్టానం ఆదేశిస్తే బరిలో ఉంటానని ఆమె తెలిపారు ఆమె భర్త అయినా ఇస్లావత్ బావ్ సింగ్ గ్రామస్థాయిలో అందరితో కలిసి మెలిసి తిరుగుతూ అందరి ప్రజల మనోభావాలను తెలుసుకొని ప్రజలకు అనుకూలంగా సేవ చేసే సుగుణాలు ఉన్న నాయకుడిగా పేరు తెచ్చు గ్రామంలో వివిధ రాజకీయ పార్టీల నాయకులు ప్రజలు వ్యక్తిగతంగా ఆమెకు మద్దతు ఇచ్చే అవకాశాలు ఉంటాయని ఆమె భావిస్తున్నారు మేడిద పల్లి ఎంపీటీసీ స్థానానికి టిఆర్ఎస్ పార్టీ అధిష్టానం ఆదేశిస్తే తాను మేడిద పల్లి ఎంపీటీసీ స్థానానికి పూరి చేయడానికి సిద్ధంగా ఉన్నట్లు ఆమె తన మనసులో మాటలను తెలియచేశారు




### తాగిన మైకంలో దౌర్జన్యానికి

# పాల్పడిన వ్యక్తులు అరెస్టు

మన సాక్షి గొంతుక న్యూస్//మధిర ప్రతినిధి మంద అశోక్చింతకాని మండలం నాగులవంచ పరిధిలో ఆదివారం రాత్రి తాగిన మైకంలో దైవ దర్శనానికి వెళ్లి వస్తున్న కుటుంబం పై దౌర్జన్యానికి పాల్పడిన వ్యక్తులను అరెస్ట్ చేసిన ఎస్ఐ వీరేందర్.
కోయచెలక గ్రామానికి చెందిన పసుపులేటి కవిత వారి కుటుంబ సభ్యులు ఆదివారం పెనుగంచిపోలు దైవదర్శనానికి వెళ్లి దర్శనం చేసుకొని తిరిగి సాయంత్రం బయలుదేరి వస్తుండగా పాతర్లపాడు గ్రామానికి చెందిన దిలీప్ మరియు శ్యామ్ ఇంకా కొంతమంది వ్యక్తులు కలిసి తాగిన మైకంలో కారు వెంట వస్తూ నాగులవంచ దగ్గరికి రాగానే వారిని ఆపి తాగిన మైకంలో వారిని బూతులు తిట్టుకుంటూ మహిళలపై దౌర్జన్యం చేసినందుకు శ్యామ్ మరియు దిలీప్ పైన కేసు నమోదు చేసి కోర్టుకు తరలించడం జరిగింది.

### బెస్ట్ అవైలబుల్ పాఠశాలలకు నిధులు వెంటనే

# విడుదల చేయాలి



తిరుమలాయపాలెం అక్టోబర్ 6 //మన సాక్షి గొంతుక// తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం రాష్ట్రంలో ఉన్న బెస్ట్ అవైలబుల్ పాఠశాలలకు నిధులు వెంటనే విడుదల చేయాలని పాలేరు నియోజకవర్గ స్వేరో అధ్యక్షులు కొంద్రు రామచంద్రు డిమాండ్ డిమాండ్ చేశారు తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం రాష్ట్రవ్యాప్తముగా ఉన్న బెస్ట్ అవైలేబుల్ స్కూళ్లకు నిధులు ఇవ్వకపోవడం తో ఎస్సీ ఎస్టీ విద్యార్థులను పాఠశాలలకు రావద్దని విద్యార్థుల తల్లిదండ్రులకు రాతపూర్వకంగా తెలియజేయడంతో ఎస్సీ ఎస్టీ కి చెందిన విద్యార్థులు విద్యార్థులు చదువుకి దూరం అవ్వాల్సిన పరిస్థితి ఏర్పడిందని. ఇన్ని సంవత్సరాలనుండి చదువుకుంటున్న పిల్లల జీవితాలతో అడ్డుకోవద్దు ఇప్పటికే పిల్లలు వారి తల్లిదండ్రులు రోడ్డున పడిన పరిస్థితి కనపడుతుంది. కాబట్టి ప్రభుత్వం వెంటనే రాష్ట్ర వ్యాప్తంగా నిధులు విడుదల చెయ్యాలని పాలేరు నియోజకవర్గం స్వేరో అధ్యక్షులు కొంద్రు రామ చంద్రు డిమాండ్ చేశారు

### డైనమిక్ లీడర్ దంతోజి నరసింహ

# చారి జన్మదిన వేడుకలు



(మన సాక్షి గొంతుక ప్రతినిధి మహేశ్వరం అక్టోబర్ 6 :) రంగారెడ్డి జిల్లా మహేశ్వరం నియోజకవర్గం కందుకూర్ మండల కేంద్రానికి చెందిన డైనమిక్ లీడర్ దంతాజీ నరసింహ చారి జన్మదిన వేడుకలు అంగరంగ వైభవంగా అభిమానులు కార్యకర్తలు పెద్ద ఎత్తున తరలివచ్చి శుభాకాంక్షలు తెలియజేయడం జరిగింది ప్రజా నాయకుడికి.. కె ఎల్ ఆర్ తో పాటు దేప భాస్కర్ రెడ్డి జన్మదిన శుభాకాంక్షలు తెలియజేయడం జరిగింది.. ఇలాంటి పుట్టినరోజులు మరెన్నో జరుపుకోవాలని పార్టీ బలోపేతానికి నీలాంటి వ్యక్తి తప్పనిసరి కావాలని జన్మదిన శుభాకాంక్షలు తెలియజేస్తూ.. ఆయురారోగ్యాలతో ఎల్లవేళలా సుఖసంతోషాలతో ఉండాలని కోరుకుంటున్నామని తెలియజేశారు.. ఈ యొక్క కార్యక్రమంలో.. డైనమిక్ లీడర్ దంతోజి నరసింహ చారి... జన్మదిన వేడుకలలో అభిమానులు కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొని శుభాకాంక్షలు జరిగింది. కందుకూర్ యూత్ అధ్యక్షులు డైనమిక్ లీడర్ దంతోజి నరసింహ చారి మాట్లాడుతూ.. నాపై అభిమానం చూపిన కార్యకర్తలకు అభిమానులకు ఎప్పుడు అండగా ఉంటూ పార్టీని ముందుకు తీసుకెళ్లే విధంగా కృషి చేస్తానని అభిమానులకు తెలియజేయడం జరిగింది జన్మదిన శుభాకాంక్షలు తెలియజేసిన ప్రతి ఒక్కరికి పేరుపేరునా ధన్యవాదాలు తెలియజేశారు



# పోలింగ్ ఆఫీసర్లకు శిక్షణ తరగతులు

అక్టోబర్ 6 మన సాక్షి గొంతుకఆత్మకూరు(ఎం)మండల కేంద్రంలో రైతు వేదిక వద్ద ఎన్నికల సిబ్బందికి నిర్వహించిన శిక్షణ తరగతులను ఆర్డీవో శ్రీనివాస్ రెడ్డి పరిశీలించారు,మండల పోలింగ్ కేంద్రాల్లో విధులు నిర్వహించనున్న పోలింగ్ ఆఫీసర్లు,అసిస్టెంట్ పోలింగ్ ఆఫీసర్లకు మండల కేంద్రంలోని రైతువేదిక క్లస్టర్ లో శిక్షణ తరగతులు నిర్వహించారు,ఈ సందర్భంగా పీఓలు,ఏపీఓలు ఎన్నికల నిర్వహణపై థీరీ, ప్రాక్టికల్ శిక్షణ తరగతులను నిర్వహించారు,ఈ కార్యక్రమంలో ఎంఎస్ఓ రాజారాం,ఎంపీడీవో రాములు నాయక్,ఎమ్మార్వో లావణ్య,ఎంఈఓ మహదేవ్ రెడ్డి, ఎంపీఓ పద్మావతి, సూపరింటెంట్ లోకేశ్వర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు,



# లక్ష్మమ్మ పార్థివదేహానికి నివాళు లర్పించిన బిఆర్ఎస్ పార్టీ శ్రేణులు

అక్టోబర్ 6 మన సాక్షి గొంతుకఆత్మకూర్(ఎం)మండలం పల్లెర్ల గ్రామ బీఆర్ఎస్ పార్టీ నాయకులు లోడి రాజేందర్ గౌడ్ మాతృమూర్తి లక్ష్మమ్మ మృతి చెందారు,వారికీ ప్రగాఢ సానుభూతి తెలిపి వారి పార్థివ దేహానికి నివాళులర్పించిన బీఆర్ఎస్ పార్టీ మండలం అధ్యక్షులు బీసు చందర్ గౌడ్ అనంతరం వారి కుటుంబ సభ్యులకు మనోధైర్యం చెప్పారు.ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు కోరే బిక్షపతి, యాస ఇంద్రారెడ్డి,పల్లెర్ల మాజీ సర్పంచ్ నాయిని నర్సింహా రెడ్డి, కూరెళ్ల మాజీ సర్పంచ్ భాషబోయిన ఉప్పలయ్య,గానగాని మల్లేశం,ఆత్మకూర్ గౌడ సంఘం అధ్యక్షులు గడ్డం దశరథ, గౌడ్,పంజల వెంకటేష్,బీఆర్ఎస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షులు సామ నరేందర్ రెడ్డి,జమ్ముల కృష్ణారెడ్డి, సోలిపురం దయాకర్ రెడ్డి,లోడి ఆంజనేయులు,లోడి నరేష్,లోడి రాజు,నోముల రమేష్,కూరెళ్ళ మనీ కుమార్ తదితరులు పాల్గొన్నారు,

## మంత్రి సీతక్క గారికి వినతి పత్రం అందించిన నేతకాని

# రాష్ట్ర అధ్యక్షులు జాడి నరసన్న



గంగారం అక్టోబర్ ( మన సాక్షి గొంతుక )నేతకాని సామాజిక వర్గానికి జెడ్పిటిసి టికెట్ ఇవ్వాలి అని మంత్రి సీతక్కగారికి వినతి పత్రం అందించిన నేతకాని. రాష్ట్ర.అధ్యక్షులు జాడి నరసన్న మహబూబాబాద్ జిల్లా ములుగు నియోజకవర్గం గంగారం మండల జడ్పీటిసి కాంగ్రెస్ టికెట్ ను నేతకాని సామాజిక వర్గానికి కేటాయించాలని మంత్రి సీతక్కని నేతకాని మహర్ సంఘం రాష్ట్ర అధ్యక్షులు జాడి నర్సయ్య వారి ప్రతినిధులు అందరూ కోరారు. గంగారం మండలంలో నేతకాని జనాభా అధికంగా ఉన్నందున, రాష్ట్ర ప్రభుత్వం ఇచ్చిన రిజర్వేషన్ ప్రకారం అక్కడ జనరల్ రావడంతో తమ సామాజిక వర్గానికి చెందిన కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు జాడి వెంకటేశ్వర్లు కు జడ్పీటిసి అభ్యర్థిగా టికెట్ ఇవ్వాలని వారు వినతిపత్రం ద్వారా విజ్ఞప్తి చేశారు.ఈ కార్యక్రమంలో సంఘం ప్రతినిధులు జనగం లక్ష్మణ్, రాజం నరసయ్య, గోగు సునీల్, గాంధర్ల కృష్ణ . రత్నం గోనే రామచంద్రరావు.తదితరులు పాల్గొన్నారు

# టీడబ్ల్యూజేఎఫ్ లో టీఏజేఎఫ్ సంఘం విలీనం

మన సాక్షి గొంతుక న్యూస్/హైదరాబాద్:తెలంగాణ రాష్ట్రంలో జర్నలిస్టుల హక్కుల సాధన,జర్నలిజం విలువల పరిరక్షణే ధ్యేయంగా పని చేస్తున్న ఏకైక జర్నలిస్టు యూనియన్ తెలంగాణ వర్కింగ్ జర్నలిస్ట్స్ ఫెడరేషన్(టీడబ్ల్యూజేఎఫ్ లో తమ సంఘాన్ని విలీనం చేస్తున్నట్లుతెలంగాణ ఆల్ జర్నలిస్ట్స్ ఫెడరేషన్(టీఏజేఎఫ్) రాష్ట్ర కమిటీ ప్రకటించింది.సోమవారం హైదరాబాద్ లోని సోమాజిగూడ ప్రెస్ క్లబ్ లో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో



టీఏజేఎఫ్ రాష్ట్ర అధ్యక్షుడు వి.రఘురాం,ప్రధాన కార్యదర్శి దత్తాత్రేయ రాజేందర్,జాతీయ కన్వీనర్ కూసం సారంగపాణి తదితరులు మాట్లాడుతూ,తెలంగాణ రాష్ట్రంలో 2020 లో ఏర్పడిన తమ సంఘం రాష్ట్రవ్యాప్తంగా 33 జిల్లాల్లో కమిటీలు ఏర్పడి జర్నలిస్టుల సమస్యలపై అధ్యయనం చేయడం జరిగిందని చెప్పారు.అయితే ఇటీవల కాలంలో జర్నలిస్టు సంఘాలు అనేకం పుట్టుకురావడం,కొన్ని యూనియన్ లు పాలకుల పక్షాన చేరి జర్నలిస్టులను



విస్మరించడం వల్ల ప్రభుత్వాలు కూడా జర్నలిస్టులను చిన్న చూపు చూస్తున్నాయని, అందుకే రాష్ట్రంలో ప్రత్యామ్నాయ జర్నలిస్టుల యూనియన్ గా తెలంగాణ వర్కింగ్ జర్నలిస్ట్స్ ఫెడరేషన్ ఒక్కటే జర్నలిస్టుల సమస్యలపై చిత్తశుద్ధితో పని చేస్తుదని గ్రహించి తాము తమ టీఏజేఎఫ్ సంఘాన్ని ఆ యూనియన్ లో విలీనం చేసి బలం చేకూర్చాలని నిర్ణయించామని అన్నారు.టీడబ్ల్యూజేఎఫ్ రాష్ట్ర అధ్యక్షులు మామిడి సోమయ్య నేతృత్వంలో ఈ రోజు తమ సంఘాన్ని టీడబ్ల్యూజేఎఫ్ లో విలీనం చేస్తూ తాము ఆ యూనియన్ లో చేరుతున్నామని ప్రకటించారు.అదే విధంగా రాష్ట్రవ్యాప్తంగా అన్ని జిల్లాల్లో ఉన్న తమ సంఘం సభ్యులంతా టీడబ్ల్యూజేఎఫ్ లో చేరుతారని వారు తెలిపారు.జర్నలిస్టుల సమస్యల పరిష్కారంలో గత ప్రభుత్వం నిర్లక్ష్యం చేసిందని, ప్రస్తుత కాంగ్రెస్ ప్రభుత్వం కూడా సమస్యలను పరిష్కరించకుండా కాలయాపన చేస్తుందని వారు ధ్వజమెత్తారు.తామంతా ఇక నుంచి టీడబ్ల్యూజేఎఫ్ ఆధ్వర్యంలో జర్నలిజం విలువల పరిరక్షణ,వృత్తి ప్రమాణాల పెంపుదలతో పాటు జర్నలిస్టుల సమస్యలపై కలిసి పోరాడతామని వారన్నారు.ఇదిలా ఉండగా అనంతరం జరిగిన ఫెడరేషన్ సమావేశంలో తెలంగాణ వర్కింగ్ జర్నలిస్ట్స్ ఫెడరేషన్(టీడబ్ల్యూజేఎఫ్) రాష్ట్ర అధ్యక్షుడు మామిడి సోమయ్య మాట్లాడుతూ, టీఏజేఎఫ్ సంఘం తమ టీడబ్ల్యూజేఎఫ్ యూనియన్ లో విలీనం కావడం మంచి పరిణామమని అన్నారు.ఈ నిర్ణయం తీసుకున్న టీఏజేఎఫ్ రాష్ట్ర నాయకులను ఆయన అభినందిస్తూ...వారికి టీడబ్ల్యూజేఎఫ్ యూనియన్ సభ్యత్వం ఇచ్చి యూనియన్ లోకి ఆహ్వానించారు.తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన తర్వాత జర్నలిస్టులు తీరని అన్యాయానికి,అవమానాలకు గురయ్యారని,గత ప్రభుత్వాలు తీరని అన్యాయం చేశాయని మామిడి సోమయ్య ధ్వజమెత్తారు.కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చి రెండేండ్లు కావస్తున్నా,జర్నలిస్టుల సమస్యలను ఇంత వరకు పరిష్కరించలేదని అన్నారు.జర్నలిస్టుల పట్ల పాలకుల వివక్ష,సమస్యల పరిష్కారం పట్ల నిర్లక్ష్య వైఖరిపై రాష్ట్రవ్యాప్తంగా త్వరలో ఐక్య కార్యాచరణతో ఆందోళన జరుగుతుందని,దీనికి జర్నలిస్టులంతా ఏకమై కలిసిరావాలని ఆయన పిలుపునిచ్చారు.ఈ సందర్భంగా టీడబ్ల్యూజేఎఫ్ చేరిన టీఏజేఎఫ్ నాయకులు శ్రీనాథరావు,షేక్ అహ్మద్, క్రాంతికుమార్ తదితరులకు మామిడి సోమయ్య సభ్యత్వం ఇచ్చి యూనియన్ లోకి ఆహ్వానించారు.ఈ కార్యక్రమంలో టీడబ్ల్యూజేఎఫ్ రాష్ట్ర ఉపాధ్యక్షులు పులిపలుపుల ఆనందం,వల్లాల జగన్,బండి విజయ్ కుమార్,రాష్ట్ర కార్యదర్శి తన్నీరు శ్రీనివాస్,మంచిర్యాల జిల్లా అధ్యక్షుడు మిట్టపల్లి మధు, రాష్ట్ర కౌన్సిల్ సభ్యుడు వెంకటస్వామి,మహబూబ్ నగర్ జిల్లా కార్యదర్శి ఎం. గోపాల్,సీనియర్ జర్నలిస్టు నాంపల్లి శ్రీనివాస్,సంజీవ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.



# స్థానిక ఎన్నికలలో సత్తా చాటాలి.



ప్రజా గొంతుక బచ్చన్నపేట మండలం కేంద్రంలో బిజెపి మండల అధ్యక్షులు బంగారు మహేష్ అధ్యక్షతన స్థానిక ఎన్నికల గురించి మండల స్థాయి సమావేశం ఏర్పాటు చేయడం జరిగింది. ఈ కార్యక్రమానికి జిల్లా అధ్యక్షులు సౌడ రమేష్ ముఖ్యఅతిథిగా పాల్గొనడం జరిగింది అనంతరం వారు మాట్లాడుతూ స్థానిక ఎలక్షన్లలో ప్రతి గ్రామంలో నుండి బిజెపి అభ్యర్థులు పోటీలో ఉంటున్నారని తెలిపారు. అలాగే స్థానిక ఎన్నికలలో బిజెపి అభ్యర్థులు తప్పకుండా గెలుస్తారని ధీమా వ్యక్తం చేశాడు. నరేంద్ర మోడీ తీసుకొచ్చినటువంటి పథకాలను ప్రజలలో తీసుకెళ్లి విస్తృతం చేయాలని సూచించారు. నరేంద్ర మోడీ పేద ప్రజల కోసం తీసుకువచ్చిన పథకాలే మా అభ్యర్థులను గెలిపిస్తాయని అన్నారు. అలాగే ముందు జరగబోయే ఎంపీటీసీ, జడ్పిటిసి పేర్లను నమోదు నమోదు చేసుకోవడం జరిగిందని అన్నారు. ప్రతి గ్రామం నుండి బిజెపి అభ్యర్థులు తప్పకుండా పోటీలో ఉంటారని గెలిచి తీరుతారని ధీమా వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో బిజెపి రాష్ట్ర నాయకులు బేజాడి బీరప్ప, శశిధర్ రెడ్డి, జిల్లా ప్రధాన కార్యదర్శి తోకల ఉమారాణి, జిల్లా నాయకులు బల్ల శ్రీనివాస్, బిజెపి జిల్లా అధికార ప్రతినిధి సద్ది సోమిరెడ్డి, జిల్లా కార్యదర్శి సంపత్, పిఏసిఎస్ఈ మాజీ వైస్ చైర్పర్సన్ సిద్దులు, మండల ప్రధాన కార్యదర్శిలు గద్దరాజు, జలంధర్, ఉపాధ్యక్షులు చక్రపాణి, యువ మోర్చా మండల ఉపాధ్యక్షులు గణేష్, సీనియర్ నాయకులు చిమ్ముల నరేందర్ రెడ్డి, నగేష్, పరంధాములు, సందీప్, సురేష్, రమేష్, రాజశేఖర్, మరియు గ్రామాల భూత అధ్యక్షులు ప్రధాన కార్యదర్శులు మండల సీనియర్ నాయకులు కార్యకర్తలు పాల్గొనడం జరిగింది.